## ఉగ్రవాదంపై కఠిన వైఖరి అవలంబించాలి

ఖమ్మం, ఏప్రిల్ 24: ఉగ్రవాదంపై భారత ప్రభుత్వం కఠిన వైఖరిని అవలంబించాలని ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు కోరారు. అలాగే, జమ్మూకశ్మీర్‌లో పర్యాటకుల ప్రాణాలు తీసిన ఉగ్రమూకలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. పహల్గామ్ వద్ద జరిగిన ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. ఈ దారుణ ఘటన యావత్ దేశ ప్రజలను కలచివేసిందని అన్నారు. ఇది దేశ భద్రతపై జరిగిన దారుణమైన దాడిగా అభివర్ణించారు. ఈ దాడిలో ప్రాణాలు కోల్పోయిన బాధిత కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## మామిడి పండ్ల మార్కెట్‌ను వినియోగించుకోవాలి : కలెక్టర్

ఖమ్మం/ రఘునాథపాలెం, ఏప్రిల్ 24: ఖమ్మంలో ఏర్పాటు చేసిన మామిడిపండ్ల మార్కెట్‌ను వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కోరారు. అలాగే, రైతులు కూడా వివిధ సీజన్లలో వచ్చే పండ్లను ఇక్కడే విక్రయించాలని సూచించారు. ఖమ్మం రోటరీనగర్‌లో ఏర్పాటు చేసిన మామిడిపండ్ల రైతుబజార్‌ను గురువారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్బైడ్ రహిత మామిడిపండ్లు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని అన్నారు. అధికారులు ఎంవీ మధుసూదన్, ముత్యాలు, అనిత, వేణు, నగేశ్, విష్ణు, అప్పర్ణ, శ్రావణి, కామేశ్వరరావు పాల్గొన్నారు.

## స్నేహితుడి కుమార్తెకు ఆర్థిక సాయం

బోనకల్లు, ఏప్రిల్ 24: స్నేహితుడి కుమార్తెకు రూ.30 వేలు ఆర్థిక సాయాన్ని మాజీ జడ్పీటీసీ బాణోతు కొండ గురువారం అందజేశారు. మండల పరిధిలోని రావినూతల గ్రామానికి చెందిన చేబ్రోలు సైదులు, రాధ దంపతులు ఇటీవల మృతిచెందారు. సైదులు కుమార్తె గౌతమి ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీలో 467/470 మార్కులు సాధించింది. ఈ సందర్భంగా బాణోతు కొండ మాట్లాడుతూ.. సైదులు అకాల మరణాన్ని జీర్ణించుకోలేకపోయామన్నారు. ఆ స్నేహితుడి కుటుంబానికి అండగా నిలవాలని భావించామన్నారు.

# పద..పద..పద..

# 'జాతర'కు వెళ్లొద్దాం పద..!


ఖమ్మంలో రజతోత్సవ సభ పోస్టర్లు అంటిస్తున్న నాయకులు


ఎర్రుపాలెంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

### ఎప్పుడో కాదు.. ఎల్లుండే..

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఈ నెల 27న జరగనుంది. దీనిని 'సభ' అనేకన్నా కూడా.. 'జాతర' అనడమే బాగుంటుందేమో..! ఎందుకంటే, ఎల్కతుర్తికి వెళ్లేందుకు బీఆర్ఎస్ శ్రేణులు మాత్రమే కాదు.. తెలంగాణ ఉద్యమ నేత కేసీఆర్ ఏం చెబుతారో విందామని యావత్ తెలంగాణ ప్రజలంతా ఉత్సుకతతో ఉన్నారు.

పద..పద..పద..
'జాతర'కు వెళ్లొద్దాం పద..!


ఖమ్మం 2వ డివిజన్‌లో సభ పోస్టర్లు అంటిస్తున్న నాయకులు


మధిర: జై తెలంగాణ నినాదాలు చేస్తున్న బీఆర్ఎస్ నేతలు


ఖమ్మం 58వ డివిజన్‌లో రజతోత్సవ సభ పోస్టర్లు ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ నేతలు ఆరెంపుల వీరభద్రం, వేములు రవి తదితరులు

## సివిల్ జడ్జీగా బాధ్యతలు చేపట్టిన ప్రశాంతి

మధిర, ఏప్రిల్ 24: మధిర సివిల్ జడ్జీగా ఎన్.ప్రశాంతి గురువారం బాధ్యతలు స్వీకరించారు. సికింద్రాబాద్ మెట్రో పాలిటన్ కోర్టు నుంచి బదిలీపై మధిర సివిల్ కోర్టుకు వచ్చారు. ఈ సందర్భంగా మధిర కోర్టు ఇన్‌చార్జి జడ్జీగా వ్యవహరించిన ఎస్.కే.మీరాఖాసీంసాహెబ్ నుంచి బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా మధిర బార్ అసోసియేషన్ న్యాయవాదులు న్యాయమూర్తులను అభినందించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు బోజడ్ల పుల్లారావు, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీచైతన్య మహోత్సవ్-2025

ఖమ్మం రూరల్, ఏప్రిల్ 24: మండలంలోని పొన్నెకల్ సమీపంలో ఉన్న శ్రీచైతన్య ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం శ్రీచైతన్య మహోత్సవ్-2025 వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ, ప్రముఖ సింగర్ కృష్ణతేజ. హాజరయ్యారు. అనంతరం సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. ఇలాంటి ఉత్సవాలు జరపడం ద్వారా విద్యార్థుల ప్రతిభా పాటవాలు ప్రదర్శించేందుకు అవకాశం ఉంటుందన్నారు. కళాశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ మాట్లాడుతూ.. శ్రీచైతన్య విద్యాసంస్థల ప్రస్థానం 25ఏళ్ల నుంచి కొనసాగుతుందన్నారు. ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థులకు వంద శాతం ఉద్యోగాలు కల్పించడం జరిగిందని తెలిపారు. డైరెక్టర్ సాయిగీతిక, శ్రీవిద్య మాట్లాడుతూ.. వచ్చే విద్యా సంవత్సరానికి అటానమస్‌గా, మారి భవిష్యత్‌లో డీమ్డ్ యూనివర్సిటీగా మార్చుతామన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ మురళీకృష్ణ, రావ్‌తేజా, పన్నాల కృష్ణమూర్తి, సుదర్శన్, రాజేష్, వైశాలి, కృష్ణ ప్రసాద్ వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

## వనజీవి కుటుంబానికి పరామర్శ

ఖమ్మం రూరల్, ఏప్రిల్ 24: ఇటీవల మృతిచెందిన ప్రముఖ పర్యావరణ వేత్త, పద్మశ్రీ వనజీవి రామయ్య కుటంబాన్ని సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ, శ్రీచైతన్య విద్యా సంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్‌తో కలిసి పరామర్శించారు. గురువారం ఆయన మండలంలోని రెడ్డిపల్లి గ్రామంలోని రామయ్య ఇంటికి వెళ్లి, రామయ్య సతీమణి జానకమ్మను పరామర్శించారు. రామయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. తనవంతు సహాయంగా రూ.20వేల ఆర్థిక సహాయం అందజేశారు.

## 'మిస్ట్' విద్యార్థులకు ఉద్యోగావకాశాలు

సత్తుపల్లిటౌన్, ఏప్రిల్ 24: స్థానిక మదర్‌థెరిస్సా అటానమస్ ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ ఫైనల్ ఇయర్ చదువుతున్న సీఎస్సీ, సీఎస్ఎం బ్రాంచ్‌లకు చెందిన శీలం శ్రీలేఖ, షేక్ సభకౌసర్, దారా నాగలక్ష్మి, మల్లాది అఖిల, కానూరి రమ్య, ఉప్పాల రూపనాగశ్రీ, షేక్ తస్లీమా ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఒక్కొక్కరూ రూ.4.5 లక్షల వార్షిక వేతనంతో పైతాన్‌ఫుల్ స్టాక్ డెవలపర్‌గా ఏమోటెక్ పీటీఈ లిమిటెడ్ సింగపూర్ కంపెనీలో ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చలసాని హరికృష్ణ గురువారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి జీవితంలో ఒక లక్ష్యాన్ని ఏర్పర్చుకొని క్రమశిక్షణతో కూడిన అభ్యసనం ద్వారా ఉద్యోగాలు సాధించాలన్నారు.

## మహోన్నత వ్యక్తి వనజీవి రామయ్య

పెనుబల్లి, ఏప్రిల్ 24: జీవితకాలంలో కోటి మొక్కలు నాటిన మహోన్నతమైన వ్యక్తి వనజీవి రామయ్య అని ఎమ్మెల్యే మట్టా రాగమయి అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వనజీవి రామయ్య సంతాపసభ నిర్వహించారు. ఈ సందర్భంగా వనజీవి రామయ్య చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు.

## రైతులు భూసార పరీక్షలు చేయించుకోవాలి

మధిర, ఏప్రిల్ 24: రైతులు భూసార పరీక్షలు చేయించుకోవాలని మధిర ఏడీఏ విజయచంద్ర అన్నారు. గురువారం మండలంలోని మాటూరు క్లస్టర్‌లోని రైతువేదికలో వ్యవసాయ శాఖ డివిజన గ్రీన్ అనే ఎన్జీవో సంస్థ వారి ఆధ్వర్యంలో భూసార పరీక్షలు నిర్వహించారు. ఈ సమావేశంలో ఏడీఏ విజయచంద్ర మాట్లాడుతూ.. పంట పండించే భూమికి భూసార పరీక్షలు చాలా అవసరమని, ప్రతి మూడు సీజన్లకు ఒకసారి భూసార పరీక్ష చేయించుకోవాలని రైతులకు సూచించారు. డిజిటల్ గ్రీన్ కోఆర్డినేటర్ యశోద, ఏవో సాయిదీక్షిత్, నాయకులు సూరంశెట్టి కిశోర్, ఏఈవో నికిత, రైతులు, డిజిటల్ గ్రీన్ సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## సురేందర్ మృతికి సంతాపం

తిరుమలయపాలెం, ఏప్రిల్ 24: మండలంలోని ప్రిండిప్రోలు గ్రామానికి చెందిన రావూరి సురేందర్(62) మృతి పట్ల ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తాతా మధు సంతాపం వ్యక్తం చేశారు. సురేందర్ గురువారం తన స్వగృహంలో గుండెపోటుతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ మృతదేహంపై పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళి అర్పించారు.

## 'మమత'లో అరుదైన శస్త్ర చికిత్స

### 75 ఏళ్ల మహిళ కడుపులో 8.8 కిలోల కణితి తొలగింపు

### వివరాలు వెల్లడించిన డైరెక్టర్ డాక్టర్ పువ్వాడ నరేన్


మాట్లాడుతున్న డాక్టర్ పువ్వాడ నరేన్

రఘునాథపాలెం, ఏప్రిల్ 24: అరుదైన శస్త్ర చికిత్సలకు ఖమ్మం మమత ఆసుపత్రి వేదికగా నిలుస్తోంది. తక్కువ ఖర్చుతో ఆధునిక వైద్యం అందిస్తూ రోగులకు ఉపశమనం కలిగిస్తోంది. తాజాగా సూర్యాపేట జిల్లా రంగాపురానికి చెందిన 75 ఏళ్ల మహిళ అండాశయంలో ఏర్పడిన 8.8 కిలోల కణితి (నిటి బుగ్గను)ని అరుదైన చికిత్స ద్వారా తొలగించారు. మహిళను సురక్షితంగా ఇంటికి చేర్చారు. ఈ మేరకు ఖమ్మం మమత ఆసుపత్రిలో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మమత మెడికల్ కళాశాల, మమత ఎడ్యుకేషనల్ సొసైటీ డైరెక్టర్ డాక్టర్ పువ్వాడ నరేన్ ఈ అరుదైన శస్త్ర చికిత్స వివరాలు వెల్లడించారు. రంగాపురానికి చెందిన టీ.సుశీల తీవ్రమైన కడుపు నొప్పితో బాధపడుతూ రెండు రోజుల క్రితం మమత ఆసుపత్రిలో చేరింది. పరీక్షలు నిర్వహించిన ప్రొఫెసర్ డాక్టర్ నైమిషా.. కుడి వైపు సీరస్ సిస్టాబెనోమా కారణంగా మహిళ ఇబ్బందులు పడుతున్నట్లు గుర్తించారు. మహిళకు శస్త్రచికిత్సలను నిర్వహించి 8.8 కిలోల బరువున్న ఒవేరియర్ సిస్టును తొలగించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ బీ.అనురాధ, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ బీ.రామస్వామి, ఆర్ఎంవో డాక్టర్ కే.సంతోశ్ పాల్గొన్నారు.

## గోడౌన్లను పరిశీలించిన చైర్మన్

బోనకల్లు, ఏప్రిల్ 24: మండలంలోని చిరునోముల, మధిర మండలంలోని దెందుకూరులో గోడౌన్లను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్‌తో కలిసి గురువారం పరిశీలించారు. గోదాముల్లో ఉన్న సన్నబియ్యం నిల్వలను పరిశీలించారు.

## అప్పుల బాధతో రైతు బలవన్మరణం

కారేపల్లి, ఏప్రిల్ 24 : పంట సాగు కోసం చేసిన అప్పులు తీర్చే మార్గం లేకపోవడంతో చావే శరణ్యమని భావించి ఓ రైతు పురుగుల మందుతాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన కారేపల్లి మండలం దుబ్బతండాలో గురువారం చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. దుబ్బతండాకు చెందిన లావుడ్యా భద్రు (52) రెండెకరాల్లో మిర్చి, మరో రెండెకరాల్లో పత్తి పంట వేశాడు. సాగు చేసిన పంటను చీడపీడలు ఆశించడంతో ఆ ప్రభావం దిగుబడులపై పడింది. దీంతో పంట సాగు కోసం తెచ్చిన అప్పులు తీర్చేందుకు వ్యవసాయం చేయడంతోపాటు ఓ షాపులో గుమస్తాగా చేరాడు. అయినా అప్పులు తీర్చే మార్గం లేకపోవడంతో తీవ్ర మనస్తాపం చెందిన భద్రు తన మిర్చి తోట వద్దకు వెళ్లి బుధవారం ఉదయం గడ్డి మందు సేవించాడు. తర్వాత భార్యకు ఫోన్ చేసి.. 'నేను గడ్డి మందు తాగాను. పిల్లలు జాగ్రత్త' అని చెప్పి ఫోన్ కట్ చేశాడు. ఆందోళనకు గురైన కుటుంబ సభ్యులు వెంటనే చేను వద్దకు చేరుకుని భద్రును ద్విచక్ర వాహనంపై ఇంటికి తీసుకొచ్చి అనంతరం వాహనంలో ఖమ్మం అసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ భద్రు గురువారం మృతి చెందాడు. మృతుడి కుమారుడు ప్రశాంత్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఏఎస్సై నాగరాజకుమారి ఘటనా స్థలాన్ని సందర్శించి విచారణ చేపట్టారు. మృతుడు భద్రుకు భార్య అచ్చమ్మ, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

## సింగరాయపాలెంలో బడిబాట

కొణిజర్ల, ఏప్రిల్ 24: మండలంలోని సింగరాయపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో గురువారం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఇంటింటికి తిరిగి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో అందుతున్న సదుపాయాల గురించి తల్లిదండ్రులకు వివరించారు.

## ఆఫ్‌టైప్ మొక్కలను పరిశీలించిన ఆయిల్‌ఫెడ్ చైర్మన్

సత్తుపల్లిటౌన్, ఏప్రిల్ 24: తెలంగాణ ఆయిల్‌ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి గురువారం సత్తుపల్లి ప్రాంతంలో పర్యటించారు. ఇటీవల సత్తుపల్లి మండలం రేగళ్లపాడు నర్సరీలో 3 లక్షల ఆఫ్‌టైప్ మొక్కలపై వచ్చిన ఆరోపణలు, ఫిర్యాదుల నేపథ్యంలో ఆయన సత్తుపల్లి ప్రాంతంలో ఆయిల్‌ఫాం తోటలను పరిశీలించారు. మండలంలోని నారాయణపురంలో జగ్గా దామోదర్‌రెడ్డి, మోరంపూడి స్వర్ణలత, గౌరిగూడెంలో పాలపాటి శ్రీనివాసరావు తోటల్లో ఆఫ్‌టైప్ పామాయిల్ మొక్కలను ఆయన పరిశీలించారు. రేగళ్లపాడు నర్సరీలో ఆయిల్‌ఫాం మొక్కలపై వచ్చిన ఆరోపణలపై ఆయన స్పందిస్తూ ఆ నర్సరీలో కల్లింగ్ లాంటివి ఏమీ లేవన్నారు. నష్టపోయిన పామాయిల్ తోటల రైతులకు నూరు శాతం పరిహారం రాదని తెగేసి చెప్పారు. ఈ తరహా పరిహారం దేశంలో ఎక్కడా ఇచ్చిన దాఖలాలు లేవని ఆయన వివరించారు. సుధాకర్‌రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, రాయల రామకృష్ణ, రాధాకృష్ణ, తుంబూరి మహేశ్వరరెడ్డి, శ్రీనివాసరెడ్డి, వెంకట్రావు, సూరిబాబు ఉన్నారు.

# భూ సమస్యలకు పరిష్కార వేదిక : కలెక్టర్


మాట్లాడుతున్న జిల్లా అధికారులు

కూసుమంచి(నేలకొండపల్లి), ఏప్రిల్ 24: నిజాం నాటి భూముల సర్వే తరువాత మళ్లీ పూర్తి స్థాయి సర్వే లేదని, మళ్లీ భూ భారతిలో సమస్యలకు పరిష్కారం లభిస్తుందని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. నేలకొండపల్లి మండలం ముజ్జుగూడెంలో గురువారం భూ భారతిపై జరిగిన గ్రామసభలో కలెక్టర్ మాట్లాడుతూ.. నూతన ఆర్ఓఆర్ చట్టం భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుంన్నారు. భూమి హక్కులపై రికార్డుల భద్రతతోపాటు గతంలో తప్పులు ఉన్నా, ప్రస్తుతం జరుగుతున్న వాటిల్లో తప్పులు జరిగినా వాటికి అప్పీలుకు అవకాశం లభిస్తుందన్నారు.

ప్రతి భూమిపై రికార్డుల పరిరక్షణతోపాటు వాటికి న్యాయమైన పట్టాలు అందించడం కోసం భూ భారతి చట్టం రూపొందిచారని భూ భారతి న్యాయవాది సునీల్ అన్నారు. భూ భారతిలో రైతు సమస్యకు పరిష్కారం అభిస్తుందన్నారు. అధికారులు రాజేశ్వరి, నర్సింహారావు, వెంకటేశ్వర్లు, ఎర్రయ్య, రాధ, సునిత పాల్గొన్నారు.

### రైతులకు భరోసా కల్పించే చట్టం

మధిర(చింతకాని), ఏప్రిల్ 24: రైతుల భూములకు భరోసా కల్పించే చట్టం భూభారతి అని జిల్లా రెవెన్యూ అధికారి ఎ.పద్మశ్రీ అన్నారు. గురువారం చింతకాని మండలం నాగులవంచలోని వీవీసీ కళ్యాణ మండపంలో భూభారతి చట్టం-2025పై అవగాహన సదస్సు నిర్వహించారు. భూభారతి కొత్త ఆర్ఓఆర్ చట్టంలో కీలక అంశాలు, చట్టంలోని వివరాలపై రైతులకు అవగాహన కల్పించారు.

### భూసమస్యల పరిష్కారానికి చట్టం

బోనకల్లు, ఏప్రిల్ 24: భూవివాదాల పరిష్కారానికి నూతన ఆర్ఓఆర్ భూభారతి చట్టం ఉపయోగపడుతుందని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎస్.ఆర్.ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన భూభారతి చట్టం అవగాహన సదస్సులో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఎంతో మంది మేధావులు, రైతులు, అధికారుల సూచనలతో భూభారతి చట్టం రైతులకు, పేదలకు ఎంతో మేలు కలుగుతుందని తెలిపారు.

## నేడు ఎస్‌బీఐటీలో ఆరోహన్ టెక్నికల్ సింపోజియం


పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎస్‌బీఐటీ చైర్మన్ కృష్ణ

ఖమ్మం అర్బన్, ఏప్రిల్ 24: ఖమ్మంలోని ఎస్‌బీఐటీ అటానమస్ కళాశాలలో ఆరోహన్-2025 జాతీయ స్థాయి టెక్నికల్ సింపోజియాన్ని శుక్రవారం నిర్వహించనున్నట్లు చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. ఈ మేరకు ఫెస్ట్ పోస్టర్‌ను కళాశాలలో గురువారం ఆవిష్కరించారు. పవర్‌పాయింట్ ప్రజెంటేషన్, కోడింగ్, టెక్నికల్ క్విజ్ పోటీలు జరుగుతాయన్నారు. కరస్పాండెంట్ డాక్టర్ జీ.ధాత్రి, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ప్రశాంతి ఆసుపత్రికి ఐఎస్‌వో, ఎన్ఏబీహెచ్ గుర్తింపు

ఖమ్మం సిటీ, ఏప్రిల్ 24: తమ ఆసుపత్రికి ఐఎస్‌వో, ఎన్ఏబీహెచ్ గుర్తింపు లభించిందని ఖమ్మం ప్రశాంతి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కేసోజు భరత్‌బాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అనేక ప్రాంతాల పేద, మధ్య తరగతి ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలు అందిస్తున్నామని పేర్కొన్నారు. నాణ్యత, నిజాయితీ, నిబద్ధత కలిగిన వైద్యులు ఉండడం వల్లనే తమ ఆసుపత్రికి అరుదైన గౌరవం లభించిందన్నారు. కాగా, ఐఎస్‌వో గుర్తింపు లభించడం పట్ల ఆసుపత్రి బాధ్యులు సంబురాలు జరుపుకున్నారు.

## ధాన్యాన్ని త్వరగా కొనుగోలు చేయాలి

### అధికారుల సమావేశంలో అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి


మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి

ఖమ్మం, ఏప్రిల్ 24: కొనుగోలు కేంద్రాలకు వచ్చే నాణ్యమైన ధాన్యాన్ని త్వరితగతిన కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ పీ.శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. ధాన్యం కొనుగోలుపై అంశంపై రాష్ట్ర బృంద సభ్యులతో కలిసి సంబంధిత అధికారులతో కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పటి వరకు రైతుల నుంచి 29,695 టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, 799 మంది రైతుల నుంచి 6,165 క్వింటాళ్ల సన్నరకం ధాన్యం కొనుగోలు చేసి రూ.3.8 కోట్ల బోనస్‌ను చెల్లించామని వివరించారు. అంతకుముందు పౌరసరఫరాల కమిషనర్ కార్యాలయం నుంచి డిప్యూటీ కమిషనర్, జనరల్ మేనేజర్ ప్రొక్యూర్‌మెంట్, ఎస్‌డబ్ల్యూసీ జనరల్ మేనేజర్ తదితరులు కూసుమంచి మండలం పాలేరులోని ధాన్యం కొనుగోలు కేంద్రం సహా మరికొన్ని కొనుగోలు కేంద్రాలను, నేలకొండపల్లిలోని అరుణాచల రైస్‌మిల్లును తనిఖీ చేశారు. అధికారులు కొండల్‌రావు, నాగేశ్వర్‌రావు, చందన్‌కుమార్, శ్రీలత పాల్గొన్నారు.

## 32 ఏళ్ల తరువాత అ'పూర్వ' సమ్మేళనం



ఖమ్మంలోని ప్రభుత్వ ఉపాధ్యాయ శిక్షణ కేంద్రం (డైట్)లో 32 ఏళ్ల క్రితం (1992-93 టీటీసీ) చదువుకున్న ఛాత్రోపాధ్యాయులు గురువారం ఖమ్మంలోని అదే కళాశాలలో అపూర్వ సమ్మేళనం నిర్వహించుకున్నారు. నాటి గురువులు, సమీప జిల్లాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు హాజరై నాటి మధుర స్మృతులను గుర్తుచేసుకుంటూ రోజంతా ఆనందంగా గడిపారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073

నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

## ఖమ్మం విజయ డైయిరీని సందర్శించిన చైర్మన్

రఘునాథపాలెం, ఏప్రిల్ 24: విజయ డైయిరీ చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి గురువారం ఖమ్మంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఖమ్మంలోని విజయ డెయిరీ ప్లాంటును సందర్శించారు. ప్లాంటులోని కంప్రెషర్, ప్యాకేజింగ్, కోల్డ్ రూమ్, బాయిలర్ తదితర ప్రాంతాలను పరిశీలించారు. ప్లాంటు ఉద్యోగులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాడి రైతులతో సమావేశమయ్యారు. పాడి రైతులకు పాల బిల్లులను ఎప్పటికప్పుడు చెల్లిస్తున్నట్లు చెప్పారు.

## ఆటో బోల్తా.. దంపతులకు గాయాలు

పెనుబల్లి, ఏప్రిల్ 24: మండలంలోని మర్లకుట గ్రామ శివారులో గురువారం ఆటో బోల్తా పడిన ఘటనలో దంపతులకు గాయాలయ్యాయి. మర్లకుంట గ్రామానికి చెందిన మోహన్‌రావు, వెంకటమ్మ దంపతులు తమ ఆటోలో పొలం వెళ్లి పనులు ముగించుకొని తిరిగి వస్తున్న క్రమంలో ఆటో అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో వారిద్దరికీ తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు 108 అంబులెన్స్‌లో పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. భార్య వెంకటమ్మ పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు.

## విద్యార్థినికి అభినందన

వైరాటౌన్, ఏప్రిల్ 24: వైరా మండలం కొండకొడిమ గ్రామానికి చెందిన బెజవాడ నర్సింహారావు, పున్నమ్మ దంపతుల కుమార్తె ప్రవల్లిక ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 980/1000 సాధించింది. మధిర గురుకులంలోని ఎర్రుపాలెంలో ఇంటర్ చదివింది. గురువారం గ్రామపెద్దలు మాజీ సర్పంచ్ డి.శ్రీనివాస్, వెంకటనారాయణ, నరసారావు, ప్రసాద్, బాబూరావు తదితరులు విద్యార్థినిని అభినందించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.

## నేడు బీఆర్ఎస్ జెండా ఆవిష్కరణ

వైరాటౌన్, ఏప్రిల్ 24: ఏన్కూరు మండలం బీఆర్ఎస్ కార్యాలయం వద్ద తెలంగాణ తల్లి విగ్రహం దగ్గర బీఆర్ఎస్ జెండా ఆవిష్కరించనున్నట్లు ఏన్కూరు మాజీ జడ్పీటీసీ బాదావత్ బుజ్జి బాలాజి సోమవారం పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి వైరా నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ ఇన్‌చార్జి బానోతు మదన్‌లాల్ హాజరవుతారని, నాయకులు, కార్యకర్తలు, ఉద్యమకారులు శుక్రవారం ఉదయం 10 గంటలకు ఏన్కూరు మండల కార్యాలయానికి హాజరుకావాలని కోరారు.

## పులి కనకదుర్గయ్యకు నివాళి

వైరాటౌన్, ఏప్రిల్ 24: లయన్స్‌క్లబ్ సభ్యుడు పులి కృష్ణార్జున్‌రావు తండ్రి కనకదుర్గయ్య గురువారం మృతిచెందాడు. విషయం తెలుసుకున్న ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కాపా మురళీకృష్ణ, లయన్స్ సభ్యులు కనకదుర్గయ్య స్వగ్రామమైన రామచంద్రాపురంలో మృతదేహంపై పూలమాల వేసి నివాళి అర్పించారు.

## మధుసూదన్‌రావుకు నివాళి

వైరాటౌన్, ఏప్రిల్ 24: వైరాలో మండల ప్రజాపరిషత్ దగ్గర ఉన్న గుట్టబడి హైస్కూల్‌లో నంబూరి మధుసూదన్ రావు ప్రSమ వర్ధంతి గురువారం జరిగింది. ఈ సందర్భంగా లయన్స్‌క్లబ్ సభ్యులు ముందుగా మధుసూదన్‌రావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం మధుసూదన్‌రావు అందించిన సేవలను కొనియాడారు. అనంతరం ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ ఆర్థిక సహకారంతో ఇద్దరు మహిళలకు కుట్టుమిషన్లు అందజేశారు.

## ఎస్ఎఫ్ఐ సభలను జయప్రదం చేయండి

వైరాటౌన్, ఏప్రిల్ 24: ఏప్రిల్ 25, 26, 27 తేదీల్లో మూడు రోజులపాటు ఖమ్మంలో జరిగే ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ ఉమ్మడి ఖమ్మం జిల్లా పూర్వ అధ్యక్షుడు బొంతు రాంబాబు కోరారు. మహాసభల జయప్రదం కోరుతూ గురువారం వైరాలో విస్తృత ప్రచారం నిర్వహించారు.

## వాటర్ ప్లాంట్ వితరణ

ఖమ్మం రూరల్, ఏప్రిల్ 24: మండలంలోని ఏదులాపురం మున్సిపాలిటీలోని జలగంనగర్ ఉన్నత పాఠశాలకు పీఎస్ఆర్ ట్రస్టు ద్వారా వాటర్ ప్లాంట్‌ను వితరణ చేశారు. మంత్రి పొంగులటి క్యాంపు కార్లాయయం ఇన్‌చార్జి దయాకర్‌రెడ్డి ప్లాంట్‌ను ప్రారంభించారు.

## అగ్ని ప్రమాద ఘటనలో రైతు మృతి

తిరుమలయపాలెం, ఏప్రిల్ 24: అగ్ని ప్రమాద ఘటనలో సాగు రైతు మృతిచెందిన ఘటన గురువారం రాత్రి మండలంలోని ప్రిండిప్రోలులో చోటు చేసుకుంది. మృతుడి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కిలారు వెంకన్న(62) తన పొలం వద్ద మొక్కజొన్న చెత్తకు నిప్పు పెడుతున్న క్రమంలో అకస్మాత్తుగా మంటలు తన పంచకు అంటుకొని తీవ్రంగా గాయపడి అక్కడిక్కడే మృతిచెందాడు. మృతుడి బార్య సులోచన మూడేళ్ల క్రితం మరణించింది. మృతుడికి ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

## ప్రభుత్వం భూములు లాక్కుంది

బోనకల్లు, ఏప్రిల్ 24: కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్టీలకు చెందిన భూములను ఇందిరమ్మ డెయిరీ పేరుతో లాక్కుందని మాజీ జడ్పీటీసీ, బీఆర్ఎస్ నాయకుడు బాణోతు కొండ ఆరోపించారు. గురువారం మండల కేంద్రంలోని ఎస్ఆర్ కళ్యాణ మండపంలో జరిగిన భూభారతి చట్టం-25పై అవగాహన సమావేశంలో కొండ మాట్లాడారు. నాడు డెయిరీ ఏర్పాటు కోసం గిరిజన రైతులను ఒప్పించి భూమిని స్వాధీనం చేసుకోవడం వల్ల ఇలాంటి పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇప్పటికైనా నిజాయితీగా అధికారులు సమస్యలపై దృష్టి సారించి పరిష్కార మార్గాలను కనుగొనాలన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

వైరాటౌన్, ఏప్రిల్ 24: వైరా వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏడీఏ తుమ్మలపల్లి కరుణశ్రీ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రైతులు అందరూ ధాన్యాన్ని తాలు లేకుండా తేమ శాతం 17% ఉండేవిధంగా మార్కెట్‌కు తీసుకురావాలని సూచనలు చేశారు. మయాన్ మంజుఖాన్, శివారెడ్డి, రాజేష్, సైదులు, రాజు పాల్గొన్నారు.

## జవాన్ రమేష్ సేవలు మరువలేనివి

ఖమ్మం రూరల్, ఏప్రిల్ 24: ఆర్మీలో సేవలు అందించిన వీర జవాన్ భూక్యా రమేష్ సేవలు మరువలేనివని ఏదులాపురం మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం ఏదులాపురం మున్సిపాలిటీలోని శ్రీసిటీలో ఓ విధికి ఆర్మీ జవాన్ భూక్యా రమేష్ వీధిగా నామకరణం చేశారు. అనంతరం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. శ్రీసిటీ పరిధిలో ఆర్మీ జవాన్ నివాసం ఉండేవాడని, ఇండో బెటాలియన్ పోలీస్ కమాండెంట్‌గా విధులు నిర్వహించిన జవాన్ రమేష్ ఇటీవల జరిగిన ఓ ప్రమాదంలో మృతిచెందాడని గుర్తు చేశారు.

## విద్యారంగాన్ని బలోపేతం చేయాలి

ఖమ్మం అర్బన్, ఏప్రిల్ 24: ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేసుకోవడంలో ఉపాధ్యాయులందరూ తమ వంతు పాత్ర పోషించాలని పీఆర్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులగం దామోదర్‌రెడ్డి అన్నారు. పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు యలమద్ది వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఖమ్మంలోని సంఘం కార్యాలయంలో గురువారం జరిగిన కార్యనిర్వాహకవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. సీపీఎస్ రద్దు, పెండింగ్ డీఏలు, పీఆర్‌సీ తదితర సమస్యల పరిష్కారానికి పీఆర్‌టీయూ కృషిచేస్తోందన్నారు.

## పీఎఫ్ స్లిప్పులు విడుదల చేయాలి

ఖమ్మం అర్బన్, ఏప్రిల్ 24: జీపీఎఫ్ స్లిప్పులు విడుదల చేయాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కమిటీ బాధ్యులు కోరారు. పార్ట్ ఫైనల్స్, ఫైనల్ పేమెంట్స్ వెంటనే మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు జడ్పీ డిప్యూటీ సీఈవోకు గురువారం వినతిపత్రం సమర్పించారు.

## 'రేపు బైక్ ర్యాలీ, సదస్సు'

ఖమ్మం అర్బన్, ఏప్రిల్ 24: ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం టీజీఈజేఈసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లాలో శుక్రవారం జరిగే ర్యాలీని విజయవంతం చేయాలని టీపీటీఎఫ్ నాయకులు నాగేశ్వరరావు, విజయ్, పద్మ గురువారం కోరారు.